నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

వివిధ వృత్తివిద్య కోర్సుల్లో ప్రవేశాలు

- 50 శాతం రాయితీతో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

సెట్విన్ టెక్నికల్ శిక్షణ ఇనిస్టిట్యూట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ద్వారా వివిధ వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వనట్లు తెలంగాణ ప్రభుత్వ కోఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసిపి, పిజి డిసిపి, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్, మగ్గం వర్క్, మోహందీ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత స్టడీ మెటీరియల్ తో పాటు కోర్స్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తామని పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తామని పూర్తి వివరాలకు నెంబర్లను 738618 0456,79891 59121 సంప్రదించాలని కోరారు. ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

పరిధి దాటి చికిత్సలు చేయొద్దు

- ఆర్ఎంపీ, పీఎంపీలకు వైద్యాధికారుల సూచన

నవతెలంగాణ-సదాశివనగర్



పీఎంపీలు, ఆర్ఎంపీలు తమ పరిధికి దాటి చికిత్సలు చేయొద్దనివైద్యాధికారి డాక్టర్ ఆస్మా అఫ్షిన్ సూచించారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో శుక్రవారం ఆర్. ఎం.పి, పి.ఎం.పి లకు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చందర్ నాయక్ అధ్యక్షత వహించారు. లిమిటెడ్ ప్రాక్టీస్ చేయాలని, హై యాంటిబెటిక్, స్టిరాయిడ్స్ వాడొద్దని ఫస్టుఎయిడ్ వరకే ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పరిమితికి దాటి చికిత్సలు చేస్తే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయాన్ని విజిట్ చేసి మాట్లాడుతున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

సిద్ధాంతాలకు కట్టుబడ్డ వ్యక్తి సీతారాం

- ఆయన మరణం.. తీరని లోటు
- సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు గంగాధరప్ప
- ఏచూరి చూపిన బాటలో ప్రజాపోరాటాలు చేయడమే ఆయనకు అర్పించే నివాళి

నవతెలంగాణ-బోధన్/మద్నూర్/గాంధారి



నివాళి అర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు



బోధన్‌లో..

తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సీపీఐ (ఎం) మాజీ జిల్లా కార్యదర్శి గంగాధర్ అప్ప అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ జంబి శెట్టి శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంగాధర్ ఏచూరి సీతారామ్‌కు నివాళులు అర్పించారు. అనంతరం మట్టపతి గంగాధరప్ప మాట్లాడుతూ సీతారాం ఏచూరి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆధ్యాత్మికం వైపు పోకుండా దేశ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వామపక్ష భావజాలంతో వామపక్ష పార్టీలో వామపక్ష ప్రజాసంఘాల్లో కొనసాగాయని అన్నారు. చిన్నప్పటి నుంచి పుట్టిన నాటి నుంచి మరణించే నాటి వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని, ఆయన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారని అన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై 12 సంవత్సరాలు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ పేద ప్రజలు కార్మికులు ఉద్యోగులు రైతుల పట్ల పార్లమెంటులో ప్రభుత్వాలను నిలదీశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించి ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో జరిగిన జాతీయ మహాసభల్లో ఐదవ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకయ్యారని ఆనాటి నుంచి నేటి వరకు పార్టీని గల్లీ నుంచి ఢిల్లీ వరకు విస్తరించడానికి అలాగే పాలకపక్షాల నిలదీయడానికి ప్రజల పక్షాన నిలిచారన్నారు. రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు సిపిఐ(ఎం) బలపడడానికి కమ్యూనిస్టులు ఎదగడానికి ఉపయోగపడే విధానాలను కొనసాగించారని అన్నారు. సీతారాం ఏచూరి మరణించడం అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న వామపక్ష పార్టీలకు కమ్యూనిస్టులకు భారతదేశంలో ఉన్న ప్రజలకు తీరని లోటని అన్నారు. వారికి నిజమైన నివాళులు అర్పించడం అంటే వారు ఆచరించిన సిద్ధాంతం ప్రకారం వారు కొనసాగించిన ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తూ రాబోయే కాలంలో భారత దేశ ప్రజల పట్ల కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అలా పని చేసిన నాడే వారికి నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ బోధన్ ఏరియా కమిటీ కార్యదర్శి బండారి మల్లేష్, సిపిఐ ఎంఎల్ పార్టీ బోధన్ ఏరియా కమిటీ కార్యదర్శి పుట్ట వరదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కుమారస్వామి, పోశెట్టి, దాసి గోపి, షేక్ నజీర్, సింగాడి లక్ష్మణ్, దేవదాస్, అర్జున్ గౌడ్, గంగామణి, పద్మ బిల్లా, కాశీనాథ్, నర్సింలు, హనుమంతరావు, షేక్ బాబా, హైమద్ భాయ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

దేశానికి తీరని లోటు

మద్నూర్ : కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) (సీపీఐ(ఎం)) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటు అని పలువురు పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) శ్రేణులు శుక్రవారం నివాళి అర్పించారు. జుక్కల్ నియోజక వర్గంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు సురేష్ గొండ ఆధ్వర్యంలో నివాళి అర్పించి మాట్లాడారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలు ప్రస్తావించి, దేశంలోని ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు ప్రస్తావించటంలో ప్రముఖ పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏచూరి ఇచ్చే సూచనలు పాలక ప్రతిపక్షలకు దిక్సూచిగా నిలిచియాన అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈరోజు జుక్కల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్. అజయ్ కుమార్, షేక్ ఫిర్దోస్. షేక్ ఫారుక్, బి. అడెప్ప, హమ్మద్, అషు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : సీపీఐ(ఎం) గాంధారి మండల కమిటీ కాట్రత్ ప్రకాశ్ ఆధ్వర్యంతో సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సాయిలు, మదు, రాములు పాల్గొన్నారు



గాంధారిలో

నివాళి అర్పించిన న్యాయవాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశంలో అందరికీ సమాన హక్కులు కావాలని అసమానతలు లేని సమాజం కోసం విద్యార్థి దశ నుంచి చనిపోయే వరకు అనేక ఉద్యమాల్లో సీతారాం ఏచూరీ భాగస్వాములు అయ్యారని పలువురు న్యాయవాదులు తెలిపారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళి అలర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జివి కృపాకర్ రెడ్డి, జె వెంకటేశ్వర, వి భాస్కర్, ఆర్ఎస్ఎల్ గౌడ్, పరుచూరి శ్రీధర్ పులి జైపాల్ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కోర్టు ఆవరణలో నివాళి అర్పిస్తున్న న్యాయవాదులు

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి
- నవతెలంగాణ కథనం నేపథ్యంలో బిచ్కుందలో పర్యటన

నవతెలంగాణ-బిచ్కుంద



మంజీర పరివాహక ప్రాంతం నుండి అనుమతులు లేకుండా ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. "రాత్రి సమయాల్లో ఇసుక రవాణా" కథనానికి స్పందించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం బిచ్కుంద తహసిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మంజీర పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా అరికట్టేందుకు చర్యలకు పూనుకున్నారు. రాత్రి సమయాల్లో అనుమ తులు లేకుండా అక్రమ ఇసుక రవాణా జరగకుండా ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించ నున్నట్టు తెలిపారు. రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వెంటనే రెవెన్యూ పోలీస్ అధికారు లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో మంజీర పరివాహక ప్రాంతానికి వెళ్లిన పోలీస్, రెవెన్యూ అధికారులను గమనించి ట్రాక్టర్లలో ఉన్న ఇసుకను అక్కడే అన్‌లోడ్ చేసి ఖాళీ ట్రాక్టర్లు వదిలేసి డ్రైవర్లు పారిపోయారు. అధికారులు ఐదు ట్రాక్టర్లను అదుపులో తీసుకున్నారు. దీంతోపాటు ఒక ట్రాక్టర్ ఇసుకతో దొరకడంతో పోలీస్ స్టేషన్ కు తరలించారు.



ట్రాక్టర్‌ను సీజ్ చేసిన పోలీసులు

నేడు పోచారం ప్రమాణం

- వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారుగా ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-బాన్సువాడ/నసురుల్లాబాద్

రాష్ట్ర వ్యవసాయ సలహాదారుగా నియమితులైన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. శనివారం ఉదయం 9.30 గంటలకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లోని హార్టికల్చర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో బాన్సువాడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున టపాసులు కాల్చుతూ సంబరాలు చేపట్టారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని మిషన్ కల్లాలి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు ఎస్సై మోహన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద ఉన్న 7 వేల రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా పేకాట క్లబ్బులు నిర్వహించినా పేకాట ఆడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేకాట ఆడుతున్న వారి సమాచారం అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

నేడు ప్రభుత్వ విద్యాసంస్థలకు పనిదినం

- ఒంటి పూట మాత్రమే ఉంటుందని డీఈవో ప్రకటన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లతో సహా కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐ, విశ్వవిద్యాలయాలతో సహా అన్ని మేనేజ్‌మెంట్‌ల పరిధిలో నేడు(రెండో శనివారం) సైతం పనిదినంగా పాటించాలని డీఈవో ఎన్‌వీ దుర్గాప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తేదీనా భారీ వర్షాల నేపత్యంలో ఈ నెల 02వ తేదీనా సెలవు ప్రకటించిన నేపథ్యంలో రెండో శనివారం పనిదినంగా పాటించాలని ఆదేశించారు. కాగా పలువురి అభ్యర్థనల నేపథ్యంలో శనివారం ఒంటిపూట మాత్రమే నిర్వహించనున్నట్లు ప్రకటించడం గమనార్హం.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి అభినందన



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ టీచర్ ముద్దుకృష్ణను కలెక్టర్ రాజీవ గాంధీ హన్మంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అభినందించారు. ముద్దుకృష్ణ తాను అవార్డు స్వీకరించిన తర్వాత మర్యాద పూర్వకంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో పాటు నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌ను కలిశారు. ఇలాగే తన బాధ్యతలు భవిష్యత్తులో కొనసాగించాలని కలెక్టర్ ముద్దుకృష్ణకు సూచించారు. ముద్దుకృష్ణ మాట్లాడుతూ.. అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, తన బాధ్యత ను పెంచిందని అభిప్రాయ పడ్డారు. ఇప్పటి వరకు తన సర్వీస్ లో దాదాపు 40 మంది విద్యార్థులను జిల్లా, రాష్ట్ర దక్షిణ భారతదేశ, జాతీయ విజ్ఞాన ప్రదర్శనలలో పాల్గొనేలా చేశానని, తన విద్యార్థులు ఇస్రో లాంటి సంస్థ లలో పనిచేసి దేశానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని ముందుంచి ఉద్రేకాలు రెచ్చగొడుతున్న కేసీఆర్

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

కౌశిక్ రెడ్డిని ముందుంచి కెసిఆర్ డ్రామాలాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కౌశికెరెడ్డి చేసిన వాక్యాలను ఖండించారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కెసిఆర్ తెలంగాణ వాసులకు ఇక్కడ సెటిల్ అయిన వారికి మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని, కానీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎక్కడ కూడా భంగం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దీనిని కేసీఆర్ గమనించాలని అన్నారు. ఎన్నికలకు ముందు సెటిలర్స్‌కు సానుకూలంగా మాట్లాడిన కేసీఆర్ కౌశిక్ రెడ్డి విషయంలో అరికెపూడి గాంధీని సెటిలర్ అంటూ మాట్లాడిన దాంట్లో ఎందుకు ఖండిస్తలేరని దాంట్లో తన పాత్ర ఏందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు సెటిలర్స్ పైన సానుకూలంగా మాట్లాడిన కేసీఆర్ మాటలు నమ్మి ఇక్కడ సెటిల్ అయిన వాళ్ళందరూ బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించారాని కానీ ఇప్పుడు కౌశిక్ రెడ్డి రూపంలో కేసీఆర్ రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నాడని మోహన్ రెడ్డి అన్నారు. కేటీఆర్ హరీష్ రావు ఎంత ప్రయత్నించినా రాష్ట్రంలో అల్లర్లు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడుతుం దని హరీష్ రావు పోలీసుల పైన చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని గడిచిన పది సంవత్సరాలు పోలీసుల ను బిఆర్ఎస్ నాయకులు అణిచివేశారని కానీ ఇప్పుడు పోలీసులకు ప్రజాస్వామ్యంగా పనిచేసే హక్కు లభించిందని ఆయన అన్నారు.

అదేవిధంగా జిల్లాలో మంత్రి ప్రశాంత్ రెడ్డి నిన్నటి నుండి సన్నాయి నొక్కులు నోక్కుతున్నాడని కౌశిక్ రెడ్డి మాటలు సరైన వాని అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని నిజంగా ప్రశాంత్ రెడ్డికి కౌశిక్ రెడ్డి వాక్యాలు సరైనవి అనిపిస్తే అది తమ పార్టీ నిర్ణయం మేరకే జరిగిందని బయటకి వచ్చి చెప్పాలని లేదంటే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, జిల్లా ఎన్ఎస్యుఈ అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబుద్ బిన్ నందన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం ,హుస్సేన్ ,నిఖిల్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)



పప్పు పరిశీలిస్తున్న డీఈవో

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని బాన్సువాడ మండల ప్రత్యేకాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. శుక్రవారం బాన్సువాడ మండలం లోని ఇబ్రహీంపేట్ గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి ప్రభుత్వ పాఠశాలలను, గ్రామపంచాయతీ కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి డిఇఓ రాజు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్మాణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, ఇంటి ముందు ఉన్న నిలువ నీటిని తొలగించాలన్నారు. ఇంటి చుట్టూ అపరిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. హై స్కూల్ , అంగన్వాడీ సెంటర్లలో మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి నవీన్, అశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రక్షించకుండా.. కించపరుస్తారా.?

- ఎస్ఐపై డీఎస్పీకి ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



డీఎస్పికి ఫిర్యాదు

కులాంతర ఆదర్శ వివాహాలు చేసుకున్న జంటలకు చట్ట ప్రకారం రక్షణ కల్పించాల్సిన పోలీసులు వారి బాధ్యతలను మరచి వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఎల్లారెడ్డి డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాసులకు పలువురు నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన అక్షయ,అనిల్ గత 5 నెలల క్రితం కులాంతర వివాహం చేసుకొని ఎంతో అన్యోన్యంగా, సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 23 వ తారీఖు నాడు అనిల్ మేనమామ రాజయ్య మరణించడని తెలుసుకొని తాడ్వాయి లో జరుగుతున్న అంత్యక్రియలకు అనిల్, అక్షయ దంపతులు వెళ్లడంతో కొందరు కురుమ కులస్తులు అనిల్ ను మాదిగ అమ్మాయిని చేసుకున్నాడని కించపరుస్తూ వారిని బహిష్కరించారని తెలిపారు. ఈ విషయంతో మనస్థాపన చెంది వారు తాడ్వాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయమై ఈనెల 12వ తారీకు నాడు పోలీస్ స్టేషన్లో మాట్లాడుకునే క్రమంలో ప్రేమ జంటకు మద్దతుగా వెళ్లిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాగయ్యలను తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు బెదిరించి కించపరుస్తూ ఏకపక్షంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నూతన జంటకు రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామన్నారు.

లండన్‌లో గణేష్ ఉత్సవాలు



నవతెలంగాణ-నిజామాబాద్

లండన్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ నరేష్ మెడిచేట్టి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవలను లండన్ లో ఉన్నటువంటి తెలుగు వారు అందరూ ఒక దగ్గరికి చేరి ఘనంగా నిర్వహించుకున్నారు. మూడు రోజుల పూజల తరువాత గణేష్ నిమజ్జన ర్యాలీని 200 మంది సభ్యులతో ఘనంగా నిర్వంచారు. పోలీసు ప్రొటెక్షన్‌తో లండన్‌లో ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన అద్దండి రక్షిత పటేల్ లడ్డూ వెలంపటలో 55,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ మెడిచేట్టి నరేష్ మాట్లాడుతూ మనం ఎక్కడ ఉన్న మన సంప్రదాయాలను పాటిస్తూనే ఉండాలని, కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు.

ఓటర్ జాబితాలో పేర్లు గల్లంతైతే మరోసారి దరఖాస్తు చేసుకోవాలి

- జీపీల్లో ఓటర్ల జాబితా ప్రదర్శన
- మార్పులు చేర్పులకు ఈ నెల 21 వరకు అవకాశం

నవతెలంగాణ-విలేకరులబృందం



ఓటర్ ముసాయిదా జాబితాలో పేర్లు గల్లంతైనా, తప్పులు ఉన్నచో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితాను జీపీల శుక్రవారం వద్ద ప్రచురించారు. మార్పులు, చేర్పులకు ఈ నెల21వ తేదీ వరకు గడువు ఉన్నట్టు తెలిపారు.

పిట్లం : మండల కేంద్రంలో ఎంపీడీవో కమలాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను ఓటరు ముసాయిదా జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీల వారీగా విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి , సిబ్బంది పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండల పరిషత్ కార్యాలయంతో పాటు 18 గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను వార్డుల వారిగా ప్రచురించినట్టు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు.

పెద్దకొడప్గల్ : మండలంలోని 23 గ్రామపంచాయతీలకు వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను ఎంపీడీఓ లక్ష్మికాంత్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో వార్డుల వివరాలను బోర్డుపైనా అతికించామని తెలిపారు.

దోమకొండ : మండలంలోని 9 గ్రామ పంచాయతీల గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా వార్డుల వారీగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నోటీస్ బోర్డుల యందు ప్రచురణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితా ను సిద్ధం చేశామని జాబితాలో ప్రజలకు ఏవైన అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామ పంచాయతీలలో ఈ నెల 14 నుండి 21 వ తేదీ వరకు అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తు అందజేయాలనీ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మాణిక్ రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేష్ , పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో దిలీప్‌పై విచారణకు ఎక్సైజ్ డీసీ ఆదేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగర ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో దిలీప్ పై విచారణ చేపట్టాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌హెచ్‌వోపై ఎక్సైజ్ సూపరిండెంట్ మల్లారెడ్డిని విచారణ చేపట్టాలని ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు. డిపో విచారణలో ఆలస్యంతోపాటు ఎస్‌హెచ్‌వోపై అరోపణలపై విచారించాలని ఈనెల 9న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విచారణ పూర్తి చేసి ఏడు రోజులలో నివేదికను అందించాలని ఎక్సైజ్ ఈఎస్‌కు ఆదేశించారు. ఎస్‌హెచ్‌వోపై నగరం నుంచి రాష్ట్ర ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు వెళ్లినట్లు తెలిసింది.

దుబ్బ స్కూల్‌ను సందర్శించిన కమిషనర్


స్కూల్‌ను సందర్శిస్తున్న కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల దుబ్బ పాఠశాలను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ వినతి మేరకు పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నట్లు కమిషనర్ మకరంద్ తెలిపారు. పాఠశాలలో గ్రావెల్ (కంకర), ఇతర సమస్యలు ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు పాఠశాల అధ్యాపక బందం తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్ చేస్తే షీటీమ్‌కు సమాచారం ఇవ్వాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయుల, విద్యార్థులు, కానిస్టేబుల్

నవతెలంగాణ-బాల్కొండ

మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీటీం కానిస్టేబుల్ విగ్నేష్, సుమతి అన్నారు. మండల కేంద్రంలోని మైనారిటీ హైస్కూల్, కాలేజీలో శుక్రవారం ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీ టీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీటీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.చందన, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పిపోయిన వృద్ధుని ఆచూకీ లభ్యం

- కుటుంబ సభ్యులకు అప్పగించిన రైల్వే పోలీసులు


మాట్లాడుతున్న ఎస్ఐ సాయిరెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల తొమ్మిదవ తేదీన అదశ్యమైన కృష్ణమూర్తి ఆచూకీ లభించిందని, అదృశ్యమైన కష్ణమూర్తిని తన కుటుంబ సభ్యులకు అప్పగించామని నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వెస్ట్ గోదావరికి జిల్లా భీమవరంకు చెందిన కష్ణమూర్తి కుటుంబ సభ్యులతో షిరిడి వెళ్లేందుకు ట్రైన్ లో వచ్చారు. ఈనెల 9న రాత్రి సమయంలో అదశ్యం కావడంతో నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదుచేసి గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. అందులో భాగంగా వ్యక్తికోసం గాలింపు చేపట్టగా ఈనెల 12న గురువారం ఆయన ఆచూకీ లభించడంతో రైల్వే పోలీసులతో పాటు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

గణేష్ నిమజ్జన సమయంలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ రాము


మాట్లాడుతున్న ఎస్ఐ రాము

నవతెలంగాణ-ఏర్గట్ల

గణేష్ నిమజ్జన సమయంలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్ఐ రాము అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సిఐ నవీన్, ఎస్సై బి.రాము ఆధ్వర్యంలో శుక్రవారం గణేష్ ఉత్సవ శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు గణేష్ మండపాల నిర్వాహకులను, యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గణేష్ నిమజ్జన సమయంలో ఎటువంటి గొడవలు లేకుండా,సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు సష్టించొద్దని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, పోలీస్ వారు తెలిపిన నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలకు వెనకాడబోమని అన్నారు. పోలీసులు ప్రజల కోసం మాత్రమే పనిచేస్తారని, నిమజ్జన సమయంలో పోలీసులకు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, గ్రామకమిటీ అధ్యక్షులు, సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నీటి నిల్వలను తొలగించుకోవాలి

- వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నివాసగహాల్లో నీటి నిల్వలను వెంట వెంటనే తొలగించుకోవాలని, వ్యాధుల బారిన పడకుండా ఎప్పటి కప్పుడు చూసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ సూచించారు. శుక్రవారం ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ (డి) గ్రామంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరిగి నీటి నిలువలను తొలగించారు. దోమల వల్ల కలిగే వ్యాధులను ప్రజలకు వివరించి దోమలు నిలవగల ప్రాంతాలను, పూలకుండీలలో నిలువగల నీటిని పడేసిన కొబ్బరి చిప్పలలో పాత టైర్లలో వాడని కూలర్లలో గల నీటిని తొలగించడం జరిగిందన్నారు. గ్రామంలో నీరు నిలువగల ప్రాంతాలను గుర్తించి గ్రామ కార్యదర్శికి నివేదించారు. ఈ నీటి నిల్వలను తొందరగా తొలగించాలని, ఆయిల్ బాల్స్ వదలాలని గ్రామ కార్యదర్శికి ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, ఆశా కార్యకర్తలు స్వర్ణ, మమత, లలిత, హసీనా పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడల్లో సత్తా చాటిన కేజీబీవీ


బాల్కొండ: పాఠశాల విద్యార్థులతో కరస్పాండెంట్ కె. రమాలక్ష్మి


మోపాల్‌లో..


మెండోరలో..

నవతెలంగాణ-బాల్కొండ/మోపాల్/మెండోర

మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరిగిన ఉమ్మడి మండల అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు తమ సత్తా చాటారు. జూనియర్ ఖోఖో, కబడ్డీ మొదటి స్థానం, అథ్లెటిక్స్ 100 మీటర్లలో మొదటి స్థానం, సబ్ జూనియర్ 400 మీటర్లలో రెండవ స్థానంలో గెలుపొందారని పాఠశాల ప్రత్యేక అధికారి గరిగే భవాని శుక్రవారం తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేక అధికారిని భవాని, పాఠశాల అధ్యాపక బందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

ఉమ్మడి బాల్కొండ మండల అంతర్ పాఠశాల క్రీడా పోటీల్లో శ్రీ వెంకటేశ్వర, మదర్ థెరిస్సా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పలు విభాగాల్లో 11 బహుమతులను గెలుచుకున్నారు. మార్చ్ ఫాస్ట్, ఖోఖో, అథ్లెటిక్ వంటి విభాగంలో విద్యార్థులు పతకాలను కొల్లగొట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం క్రీడాకారులను కరస్పాండెంట్ కే.రామలక్ష్మి, హెడ్మాస్టర్లు సుబ్బారెడ్డి నర్సింహారెడ్డి అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కంజర విద్యార్థులు ఎంపిక

మోపాల్ : రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మోపాల్ మండలం కంజర మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె. సత్యనాథ్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14 న వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు మనోజ్, ప్రమోద్ పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఖచ్చితంగా విజయం సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తారని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు కంజర విద్యార్థినిలు

ఈ నెల 8న సుద్దపల్లిలో జరిగిన బాలికల జిల్లా జూనియర్ బేస్ బాల్ ఎంపికలో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కంజర విద్యార్థినిలు స్నేహిత, చంద్రహాసిని, స్పందన, ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉదయ్ శీల, వ్యాయామ ఉపాధ్యాయురాలు నల్లూరి లత తెలిపారు. వీరు ఈనెల 14 నుండి 16 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ విజయ లలిత అభినందించారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడానికి కషి చేస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు కోరారు

మెండోర : మూడు రోజులుగా నిర్వహించిన ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి క్రీడల పోటీల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ వెల్గటూర్ విద్యార్థులు పాల్గొని సబ్ జూనియర్ అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ విద్య అందించడంతో పాటు, క్రీడల్లో ప్రోత్సహిస్తు విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడలలో మెళకువలు నేర్పిస్తూ ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్‌కు ప్రధానోపాధ్యాయుడు అజ్మత్ పాశ అభినందించారు. మునుముందు మరెన్నో విజయాలు సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. కార్యమంలో ప్రధానోపాధ్యాయుడు అజ్మత్ పాశ, వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండారి గ్రూప్ విజయలక్ష్మి హాస్పిటల్‌లో గణపతి వద్ద అన్నదానం


అన్నదానం చేస్తున్న ఆస్పత్రి యాజమాన్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడి ప్రాంతంలోని రెడ్ క్రాస్ ఎదురుగా ఉన్న కాలనీలోగల బండారి గ్రూప్ విజయలక్ష్మి హాస్పిటల్ ప్రసూతి స్త్రీ వైద్య సంతాన సాఫల్య లాప్రోస్కోపీ కేంద్రంలో ఏర్పాటుచేసిన గణేష్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజ్మెంట్ భోజన్న మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలను తమ ఆసుపత్రి ఆవరణంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా తమ ఆసుపత్రిలో వినాయకుడిని ఏర్పాటు చేసి వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేస్తూ ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌లో ఉన్న వారి బంధువులు కూడా పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేస్తారని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమం ప్రతి శుక్రవారం తమ ఆసుపత్రి ఆవరణంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా డాక్టర్ బండారి సుజాత ప్రత్యేక పూజా కార్యక్రమాలను కుటుంబ సభ్యుల సమేతంగా నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వసతులను అందుబాటులో ఉంచామని చెప్పారు. కోత లేకుండా, నొప్పి లేకుండా, మత్తు అవసరం లేకుండా, శస్త్ర చికిత్స (సర్జరీ) లేకుండా, మహిళల యొక్క అన్ని సమస్యలకు లేజర్ చికిత్స అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రి ఇన్ పేషంట్ అటెండర్స్ ప్రతి ఒక్కరూ బంధుమిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


అన్నదానంలో పాల్గొన్న సిబ్బంది, తదితరులు

చివరి రోజు వెరిఫికేషన్ ప్రక్రియ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ ప్రవేశాలకు నిర్వహించిన వెరిఫికేషన్ ప్రక్రియ చివరి రోజు కొనసాగింది. ఇందులో భాగంగా శుక్రవారం చివరి రోజు వెరిఫికేషన్‌కు విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలి వచ్చారు. ద్యార్థుల సౌకర్యార్థం మాస్ కమ్యూనికేషన్(జర్నలిజం) విభాగంతో పాటు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యూ, ఎబివిపి విద్యార్థి సంఘాల నాయకులు సైతం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా సేవలు అందించారు. విద్యార్థులకు వెరిఫికేషన్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో మాస్ కమ్యూనికేషన్ విభాగం విద్యార్థులు శ్రీను రాథోడ్, ప్రదీప్ జిల్లెడివార్, కార్తీక్, శివ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలను ప్రోత్సాహించాలి

- మండల ఆరోగ్య విస్తరణ అధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం కావాలని ప్రోత్సహించే విధంగా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కావడం వల్ల కలిగే లాభాలను వివరించాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ అన్నారు. శుక్రవారం ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ (డి) గ్రామంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై వివరించారు. గర్భిణులకు హిమోగ్లోబిన్ అభివద్ధి చెందడానికి కావలసిన ఆహారపదార్థాలైన తాజా ఆకుకూరలు, కూరగాయలు బీట్రూట, క్యారెట్లు, గోంగూర, బెల్లం పల్లి పట్టీలు లాంటివి అధికంగా తీసుకోవాలని అన్నారు. దీంతో ప్రసవం సమయం నాటికి 12 గ్రాముల హిమోగ్లోబిన్ కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవం కావాలని ప్రోత్సాహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కావడం వల్ల కలిగే లాభాలు, నష్టాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్లు కావేరి, అంజమ్మ, గంగామణి, కతీజ, రజిత, లలిత, ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, ఆశా కార్యకర్తలు స్వర్ణ, మమత, లలిత, హసీనా పాల్గొన్నారు.

కేంద్రం తక్షణమే రూ.2000 కోట్లు విడుదల చేయాలి : సీపీఐ


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తక్షణమే 2000 కోట్లు విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే వరద బాధితుల సహాయార్థం తెలంగాణకు 2000 కోట్లు విడుదల చేయాలని శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ని సిపిఐ బందం పి సుధాకర్, వై. ఓమయ్య, కమలాపురం రాజన్న, అంజలి, సాయిలు, ఆలీ ఇమ్రాన్‌తో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు 3 నెలల పాటు ఉచితంగా నిత్యవసర వస్తువులను ప్రభుత్వం అందించడంతోపాటు, వారి విద్యార్థుల ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. వరద బీభత్సవం వల్ల చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల పరిహారం చెల్లించాలని, పూర్తిగా ధ్వంసమైన ఇళ్లను తొలగించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు భవిష్యత్తులో ముంపుకు గురి కాకుండా ఉండే స్థలంలో నిర్మించి ఇవ్వాలని తెలిపారు. ఇండ్లలో నీరు చేరి యావత్ నష్టపోయిన కుటుంబాలకు 50 వేలు నష్టపరిహారం, పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి తక్షణమే రెండువేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష, నిర్లక్ష్యం ప్రదర్శించకుండా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి 10వేల కోట్లు కేటాయించి ఇండ్లలోకి వరద వచ్చి సామాగ్రి సర్వం నష్టపోయిన వారందరికీ పశు సంపద పంటలు పూర్తిగా నష్టపోయిన వారికి ప్రాణనష్టం వల్ల కోలుకోలేకుండా ఉన్న కుటుంబాలకు ఆసరా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నిల్వఉన్న నీటిలోనే దోమ లార్వ వృద్ధి


మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్‌లో గ్రామంలో చేపట్టిన ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి కుండిలను, పూల కుండీలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పనికి రాని టైర్లు, బకెట్లలో, ఖాళీ కొబ్బరి బొండాలలో నీళ్ల నిల్వ ఉంచకూడదన్నారు. ఖాళీ చేసి పనికి రాని వస్తువులను పడేయాలని, కూలరులో ఉన్న నీళ్లను తీసివేసి శుభ్రంగా ఉంచుకోవాలని లేదంటే వీటన్నింటి వలన రోజుల తరబడి నిల్వ ఉన్న నీటిలో లార్వా, దోమలు వృద్ధి చెంది ఆరోగ్యానికి హాని చేస్తాయని తెలిపారు. ప్రజలు కూడా సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, రోజుల తరబడి నీరు నిల్వ ఉంటే దోమలు వద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

దోమల నివారణ చర్యల పరిశీలన...

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన దోమల నివారణ చర్యలను ఎంపీడీవో పరిశీలించారు. గ్రామంలోని పలు కాలనీలో పర్యటించారు. పారిశుధ సిబ్బందితో వర్షం నీరు నిలిచిన గుంతల్లో, మురికి కాలువల వెంట దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమల లార్వాను చంపేందుకు, దోమల నివారణ కోసం నీటి మడుగులో ఆయిల్ బాల్స్ వేయించాలని కార్యదర్శికి సూచించారు. నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా దోమల వద్ధిని నివారించవచ్చని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లోని చెత్తను వీధిలో, మురికి కాలువలలో పాడేయకుండా ఇంటిలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా గ్రామ పంచాయతీ ద్వారా అందించిన చెత్తబుట్టలో నిల్వ ఉంచుకొని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినపుడు అందులోనే వేయాలన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, దానిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

- డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శాంతన్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సమస్యలు పరిష్కరించి విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శంతన్ డిమాండ్ చేశారు. మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మామిడిపల్లి, గోవింద్‌పేట్, చేపూర్, పిప్రి, తదితర పాఠశాలలను పర్యటించి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలని, పిఆర్సి జూలై 2023తో గడువు ముగిసినందున వెంటనే రిపోర్టులు తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని, బదిలీలు పొందిన ఉపాధ్యాయులను సబ్సిట్యూట్‌తో సంబంధం లేకుండా విడుదల చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398/వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మరియు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొదటి మూడు తరగతులను అంగన్వాడీలో విలీనం చేయాలని ప్రతిపాదనలు విరమించుకోవాలని, గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను నియమించకపోవడం వల్ల విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే ఎంఈఓతోపాటు డిప్యూటీ డివో పోస్టులను భర్తీ చేయాలని, తద్వారా విద్యారంగ పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి.దాసు, రాసరి పెంటన్న, విజయ్ కుమార్, ఏక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

మదన్‌మోహన్‌కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న హుస్సేన్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు మంత్రి పదవి రావాలని కోరుతూ నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ నాయకుడు గులాం హుస్సేన్ రాజస్థాన్లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో శుక్రవారం రోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజల కోసం పని చేసే మనిషికి మంత్రి పదవి రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గులాం హుస్సేన్ తెలిపారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి


శ్రీపతిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాకు ఇటీవల బదిలీపై వచ్చిన జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతిని ముదిరాజ్ మహాసభ యువజన రాష్ట్ర నాయకులు కుక్కల రాజు, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ యువజన అధ్యక్షులు దాసరి నాగరాజ్ లు శుక్రవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలు ప్రతి మత్స్యకార అందేలా కృషి చేయాలని కోరారు. జిల్లా మత్స్ శాఖ అధికారి శ్రీపతి మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న మత్స్యకారుల సమస్యలు అన్నింటిని పరిష్కార దిశగా సహకరిస్తామని అన్నారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

- ముందస్తు అరెస్టు పట్ల బీఆర్ఎస్ నాయకుల మండిపాటు

నవతెలంగాణ-విలేకరులబృందం

చలో హైదరాబాద్‌కు తరలేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు పలు మండలాల్లో శుక్రవారం తెల్లవారు జామున ముందస్తు అరెస్టు చేశారు.

కామారెడ్డి : బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి ఇంటిపై నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి హరిష్ రావు పిలుపు మేరకు కామారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ తరపున శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ కు బయలుదేరి వెళ్తున్న పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి కామారెడ్డి పట్టణ పోలిస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు పిప్పిరి వెంకటి, జూకంటి ప్రభాకర్ రెడ్డి, మల్లన్నగారి భూంరెడ్డి, కౌన్సిలర్లు ఎండి, నజీరోద్దిన్, పిట్ల వేణుగోపాలు, గెరిగంటి లక్ష్మినారాయణ, సంగి మోహన్, అన్నారం నరేష్ రెడ్డి, ఎండి షౌకత్ అరెస్ట్ చేశారు.

భిక్కనూర్ : బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరుతున్న బిఆర్ఎస్ ఉద్యమ నాయకులను తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేసినట్టు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, భూంరెడ్డి, మల్లేశం, బాలకృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి, సత్తయ్య, సునీల్, తదితరులు ఉన్నారు.

బాన్సువాడలో ముందస్తు అరెస్టులు

నసురుల్లాబాద్: బాన్సువాడ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. బాన్సువాడ పట్టణంలో బీఆర్ఎస్ నేత మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ గణేష్ ఇతర నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. నస్రుల్లాబాద్ మండలంలో మరో ఆరుగురిని ముందస్తు అరెస్టు చేశారు. అలాగే బీర్కూరు మండలంలో ఐదుగురిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ పార్టీ ప్రధాన నేత షేక్ జుబేర్ మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ధర్నాకు హైదరాబాద్ బయలుదేరుతున్న బిఆర్ఎస్ ఉద్యమ నాయకులను తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి, హరీష్ రావు అరెస్టుకు నిరసనగా హైదారాబాద్ తరలి వెళుతున్న పార్టీ నాయకులను అరెస్ట్ చెయ్యడం సరికాదన్నారు. అరెస్టు అయిన వారు గొడిసెల నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, మోసిన్, మంగళి సాయికుమార్, దేశ్ పాక్ సాయిలు, దొంతి భాస్కర్ తదితరులు ఉన్నారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

మద్నూర్ : హైదరాబాదుకు తరలి వెళ్లే నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడంతో... అరెస్టులతో ఉద్యమాలు ఆగవు అని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులను ఉదయాన్నే ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. దీంతో నాయకులు పోలీస్‌స్టేషన్‌కే పరిమితమైయ్యారు.

బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

నాగిరెడ్డిపేట్ : కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా హరీష్ రావు పిలుపుమేరకు సైబరాబాద్ కమిషనరేట్ బయలుదేరిన నాగిరెడ్డిపేట బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం రోజు స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణ, వెంకట్ రెడ్డి, మంగళి యాదగిరి, దుర్గారెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

లింగంపేట: లింగంపేట మండలం బిఆరస్ నాయకులను శుక్రవారం లింగంపేట్ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో మండల పార్టీ అధ్యక్షులు దివితి రమేష్ కోకల సాయిరాం శ్రీకాంత్ బండి నరసింహులు లక్ష్మణ్ తదితరులున్నారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా మంద అరెస్టు చేశామని లింగంపేట సే అరుణ్ కుమార్ తెలిపారు.

ముందస్తు అరెస్ట్

పెద్దకొడప్‌గల్ : మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పలువురు నాయకులను పోలీసులు మందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పార్టీ మండల అధ్యక్షులు విజయ్ దేశాయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుండి హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా అందిస్తామని పంట కాలం చివరి దశకు వచ్చేనాటికి కూడా రైతు భరోసా అందడం లేదన్నారు. రుణమాఫీ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెద్ద కొడపగల్ మండలంలో రుణమాఫీ కేవలం 45 శాతం మంది రైతులకు అయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిగా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు అన్నారు.


నాగిరెడ్డిపేట్‌లో నాయకుల అరెస్ట్..


పెద్దకొడప్‌గలలో..


కామారెడ్డిలో

పనులు వేగవంతంగా చేపట్టాలి

- మండల ప్రత్యేక అధికారి సురేందర్


పనులను పరిశిలిస్తున్న మండల ప్రత్యేక అధికారి సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

చారిత్రక కట్టడమైన నాగన్న గారి మెట్ల బాయి రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సురేందర్ అధికారులకు సూచించారు. శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని నాగన్న గారి మెట్ల బాయి పనులను ఆయన పరిశీలించారు. చారిత్రక కట్టడమైన నాగన్న గారి మెట్ల బావి ఇన్ఫోసిస్ సంస్థ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పునర్నిర్మాణం పనులను చేపడుతుందన్నారు. ఇప్పటికే పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. త్వరలో పర్యాటక కేంద్రంగా నాగన్న గారి మెట్ల బాయి ప్రారంభోత్సవం జరుగుతుందని పర్యాటకు కనువిందు చేసేలా విద్యుత్ దీపాలు రోడ్డు పనులు కొనసాగుతున్నాయన్నారు. పనులను వేగవంతంగా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్ రూరల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మేనేజర్ వినోద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్. ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-పిట్లం

పనిచేయకుండా ఖాళీగా ఉండటంతో తల్లిదండ్రులు మందలించారనే కోపంతో క్షణికావేశంలో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన బొల్లారం నాందేవ్ (23) ఎటువంటి పనిచేయకుండా ఖాళీగా ఉంటున్నాడు. దీంతో తల్లిదండ్రులు మందలించారు. తల్లిదండ్రులు మందలించారనే మనస్థాపంతో శుక్రవారం తెల్లవారుజామున 6 గంటలకు గ్రామ శివారులోని వాళ్ల పొలము దగ్గరలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా మృతుడికి పెళ్లి కాలేదని వివరించారు.

రక్తదానం ఇతరులకు జీవం పోస్తుంది

- సార్వజనిక్ గణేష్ మండలి ఆధర్యంలో రక్తదాన శిబిరం


రక్తదానం నిర్వహిస్తున్న సార్వజనిక్ గణేష్ మండలి సభ్యులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల పరిధిలోగల మోగా గ్రామంలో శుక్రవారం నాడు సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ముఖ్యులు పరమేష్ పటేల్ మాట్లాడుతూ రక్తదానం అంటే ఇతరులకు జీవం పోస్తుందని అన్నారు. ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి బాన్సువాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గాంధారి

భారతీయ జనతా పార్టీ గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు గౌరారం గ్రామంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావు, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, బిజెపి మండల అధ్యక్షుడు ఇకొల్ల మధుసూదన్ రావు, భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ కే ప్రభాకర్, ఓబీసీ మోర్చా గాంధారి మండల అధ్యక్షుడు నామ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని కొరుపోలు భయంపల్లి గ్రామాల్లో శుక్రవారం భారతీయ కిసాన్ సంఘ్ కమిటీలను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో భారతీయ కిషన్ సంఘ్ జెండాలను ఆవిష్కరించారు. కొరుపోలుకు చెందిన భారతీయ కిషన్ సంఘ అధ్యక్షునిగా ద్యాగరి సాయిలు ఉపాధ్యక్షుడు ఎల్లయ్య కార్యదర్శి చిలుక సాయిలు సభ్యులు రాములు నారాయణ రమేష్ కాశిరాం సాయిలు భాస్కర్ పోచయ్య భూమయ్య చింతకుంట సాయిని లక్ష్మణ్ నయీముద్దీన్ శ్రీకాంత్ అంజయ్య తుప్ప టు బోయిన్పల్లి అధ్యక్షులుగా రవీందర్ ఉపాధ్యక్షులుగా సాయిలు కార్యదర్శి గోవింద్ విజయలను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి రెడ్డి సురేందర్ రాజేశ్వర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి


వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని గుడిమెట్ గ్రామానికి చెందిన మహాదేవుని గుట్టపై ఉండే మహారాజు మహాదేవ్‌పై యూట్యూబర్లు అసభ్యంగా, కించపరిచేలా సినిమాలు తీస్తున్నారని వారిని కఠినంగా శిక్షించాలని అర్లరాజు సాయిబాబా పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. లింగ మర్మం షార్ట్ ఫిలిం శివునిపై చాలా అసభ్యకరంగా తీశారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

27న జిల్లా స్థాయి యువజన పోటీలు

- జిల్లా యువజన, క్రీడల అధికారి జగన్నాథం

నవతెలంగాణ-కామారెడ్డి


జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం కామారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా స్థాయి యువజన పోటీలు ఉదయం 10 గంటల నుంచి కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తామని జిల్లా యువజన, క్రీడల అధికారి జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం(బృందం), జానపద నృత్యం (వ్యక్తిగత/ సోలో), జానపద గీతాలు (బృందం), (వ్యక్తిగత/ సోలో), సైన్స్ మేళా, హస్తకళ, వస్త్రకళ, అగ్రో ఉత్పత్తుల పై కళాభారతి ఆడిటోరియంలో పోటీలు ఉంటాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కథ రచన, పెయింటింగ్,(డిక్లరేషన్/ ఎలుకేషన్), కవిత్వం పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామనీ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను జనవరి 12,2025 నుంచి జనవరి 16,2025 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని ఆ ప్రకటనలు పేర్కొన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొను యువతి, యువకులు కామారెడ్డి జిల్లాకు చెందిన వారే ఉండాలని పోటీలు నిర్వహించే తేదీ నాటికి పదిహేను సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో నిర్వహించబడిన జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులు లేదా గ్రూపులు ఈ పోటీలకు అనర్హులు. జానపద నృత్యం బృందం: ఒక్కొక్క బృందంలో పది మంది మాత్రమే ఉండాలి. జానపద నృత్యాలు భారతీయ సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. ప్రదర్శనకు పదిహేను నిమిషాల సమయం మాత్రమే ఇవ్వబడు తుంది. పూర్తి వివరాలకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం రూమ్ నెంబర్ 223ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడల అధికారి కె.ఎస్. జగన్నాథం ఆ ప్రకటనలో వివరించారు.

వివిధ అంశాలపై సమీక్ష

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చందర్ నాయక్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్, గ్రామ పరిసరాల పరిశుభ్రత, వనమహోత్సవం ఐకెపి మహిళా శక్తి అంగన్వాడీ లు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా చూడాలి


అవగాహ కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-పిట్లం

నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 9 , 10 , 11 , 12 వార్డులలో డ్రై డే , ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వర్షా కాలం నేపథ్యంలో అంటు రోగాలు, విష జ్వరాలు ప్రబులుతున్న దృష్ట్యా పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా చూసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో గల టైర్ , కొబ్బరి చిప్ప పలు వస్తు సామాగ్రి లలో నీటి నిల్వలు పేరుకుపోయి దోమలు అభివృద్ధి చెంది అవకాశం ఉన్నందున నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మధురిమ , అంగన్వాడీ టీచర్ కుమ్మరి రాధా, గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ , ఆశా వర్కర్ మమత తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన సమయంలో

అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు


భిక్కనూర్‌లో మాట్లాడుతున్న సీఐ


మద్నూర్‌లో రూట్ మ్యాప్ పరిశీలన

నవతెలంగాణ-భిక్కనూర్

గణేష్ నిమజ్జన సమయంలో అల్లర్లు సృష్టిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో గణేష్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజు నాటి రాత్రి గొడవలు లేకుండా డీజేలు పెట్టకూడదని, నిమజ్జన సమయాలు, వినాయక విగ్రహాలు తరలించే మార్గం, డ్రైవర్ జాగ్రత్తలు తెలియజేశారు. పండుగను ప్రశాంతంగా ముగించుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

గణేష్ నిమజ్జన రూట్ మ్యాప్ పరిశీలన

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించే గణేష్ నిమజ్జన ఉత్సవ వేడుకలకు రూట్ మ్యాప్‌ను పోలీస్ రెవెన్యూ ట్రాన్స్కో పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పరిశీలించారు. గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమానికి మండల కేంద్రంలో ఇబ్బందికరంగా ఉన్న కరెంటు వైర్లను తొలగించాలని పోలీస్ శాఖ ట్రాన్స్కో షాక్ అధికారులకు ఆదేశించారు. చెరువు వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. చెరువు ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు క్రేన్ల ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రూట్ మ్యాప్ పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి ముజీబ్, ఎంపీడీవో రాణి, మండల ప్రత్యేక అధికారి నాగరాజ్, పోలీస్ సిఐ నరేష్, ఎస్సై విజయ్ కొండ ట్రాన్స్కో ఏఈ అరవింద్ గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన

గాంధారి: గాంధారి మండల కేంద్రంలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగే గణేష్ నిమజ్జనాల శోభయాత్ర రూట్ మ్యాప్, నిమజ్జనం చేయు ప్రదేశాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందజేశారు. పరిశీలించిన వారిలో గాంధారి తహసిల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఎస్ఐ ఆంజనేయులు. డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ పంచాయతీ సెక్రెటరీ నాగరాజు తదితరులు ఉన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

భిక్కనూర్: భిక్కనూర్ పట్టణ కేంద్రంలో గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని సిద్ధరామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న కుంట సమీపంలో విద్యుత్ దీపాలు, వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గణేష్ నిమజ్జన సమయంలో మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించి నిమజ్జనం చేసుకోవాలని సూచించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


నిల్వ నీటిని పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగు వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రోజున పర్యటించి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతూ ఇండ్లల్లో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకు ఒకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచుకోకూడదని, కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాలలో ఉంచకుండదాని సూచించారు. ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లు,కాలువలు శుభ్రంగా ఉండాలని, ఎక్కడ చెత్తాచెదారం ఉండకూడదని, చెత్తను ప్రతిరోజు వచ్చే ట్రాక్టర్లలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటా


విద్యార్థులకు షూస్‌లు అందజేసిన్న పూర్వ విద్యార్థి సంతోష్ రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సంతోష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు 25వేల రూపాయల విలువచేసే షూస్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నతా స్థాయికి ఎదగాలని సూచించారు. పేద విద్యార్థులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రరావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ లింగాల కిష్ట గౌడ్, మాజీ ఎంపీపీలు గాల్ రెడ్డి, సుదర్శన్, గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు గాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-ఏర్గట్ల



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం ప్రోద్బలంతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అరికెపూడి గాంధీకి చెందిన అనుచరులు దాడిచేయడం హేయమైన చర్య అని, మండల బీఆర్ఎస్ పార్టీ తరపున దీనిని ఖండిస్తున్నామని తెలిపారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు పూర్ణానందం అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంటనే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆయన అనుచరులు కౌశిక్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని, వారిని ప్రభుత్వం తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా కే.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి



ఎంపీడీవోను సన్మానిస్తున్న పలువురు

మండల పరిషత్ అధికారిగా శుక్రవారం కే శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు సూపరెంటెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు ఉమ్మడి కోటగిరి, పోతంగల్ మండలాలకు తన వంతు బాధ్యతను నెరవేరుస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు ఎంపీఓ చందర్, సిబ్బంది విటల్, సుధీర్ తదితరులు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్చం శాలువాతో సన్మానించారు

ఎస్‌జిటీయు నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన ఎస్‌జిటీయు నూతన కార్యవర్గం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఎస్ జి టి యూనియన్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ ఎం.వెంకటరమణ, కో కన్వీనర్ గంగ ప్రసాద్, మండల ఎస్‌జిటి ఉపాధ్యాయుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు పుప్పాల నవీన్ కుమార్, ఎంపీపీఎస్ బాబాపూర్, ప్రధాన కార్యదర్శి గట్ల హరీష్ కుమార్, ఎంపీపీ ఎస్.లింగాపూర్, లింబగిరి వెంకట్ నర్సయ్య, ఎంపీపీఎస్ బిక్లానాయక్ తాండ, సిహెచ్ ప్రదీప్‌రాజ్, ఎంపీపీఎస్ పల్లికొండ, కోశాధికారి ఆర్ ప్రదీప్, ఎంపీపీఎస్ రూపుల తాండ, మహిళా అధ్యక్షులు లింబగిరి మంజుల ఎంపియుపిఎస్ రహత్ నగర్, మహిళా కార్యదర్శి ఎమ్. శైలజ ఎంపీపీ ఎస్ బాపూజీ నగర్, కార్యవర్గ సభ్యులు ఎం.దినేష్ ఎంపీపీ ఎస్ ముచ్కూర్, డి-వినోద్ ఎంపీపీఎస్ గోన్‌గొప్పులను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ ఎస్‌జిటి సమస్యలైనా పి ఆర్‌సి వేతన వ్యత్యాసం ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల పోస్టుల్ని మంజూరు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఎస్‌జిటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసే గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గ్రామంలోని 12 వార్డులకు 12 పోలింగ్ స్టేషన్లను గ్రామ పంచాయతీ ఎన్నికలకోసం పరిశీలించినట్లు ఎంపీడీవో తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్ల కోసం పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలకోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 12న పట్టణంలోని ఎన్జీఎస్ స్కూల్లో హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్‌లో మంచి ప్రతిభ కనబరిచి కల్లెడ హైస్కూల్‌కు చెందిన బండారి హరికుమార్ ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 14 ,15 తేదీల్లో జేఎన్ స్టేడియం హనుమకొండలో జరగబోయే 38వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పిడి పింజ సురేందర్ శుక్రవారం తెలిపారు.. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారున్ని, అందుకు ప్రోత్సహించిన పిడిని ప్రధానోపాధ్యాయులు రామోజీ నాగరాజు, ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ ఎంపికపై విడీసి సభ్యులు, గ్రామ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

వర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో వేముల కాషాగౌడ్ కు డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం పరిశోధక విద్యార్థి వేముల కాషా గౌడ్ డాక్టర్ ప్రొఫెసర్ కే రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో సహకార సంఘాల సమస్యలు, రాజన్న సిరిసిల్ల జిల్లా భవిష్యత్తు అవకాశాలు అనే అంశంపై పరిశోధన జరిపారు. శుక్రవారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినల్ ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఉస్మానియా యూనివర్సిటీ హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథంపై ప్రశ్నలు లేవనెత్తినారు. అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చారు. పరిశోధక విద్యార్థి అందించిన జవాబులకు బహిరంగ మౌఖిక పరీక్షకు హాజరైన ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్ డీన్ సోషల్ సైన్సెస్ పీహెచ్డీ డిగ్రీ ప్రధానానికి ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ పున్నయ్య, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ ఎన్ స్వప్న, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ సిబ్బంది పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ వైవా కార్యక్రమాన్ని బిఓఎస్ చైర్మన్ డాక్టర్ సంపత్ సమన్వయం చేశారు.

నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండలంలో కోటగిరి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కోటగిరి , ఎత్తొండ గ్రామల విద్యుత్ వినియోగ దారులకు విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనిఏఈ నాయిని కృష్ణ తెలిపారు. రెండవ శనివారం సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3:30 నుండి 05వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

జీపీల్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రదర్శన

- మార్పులు, అభ్యంతరాలుంటే తెలపాలి
- 14నుండి 21వరకు అవకాశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ మేరకు శుక్రవారం డ్రాఫ్ట్ ఓటర్ జాబితా గ్రామ పంచాయితీ వార్డుల ప్రకారం జాబితా మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూడా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా గ్రామ పంచాయితీ వార్డుల ప్రకారం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ జాబితాలో మార్పులు, అభ్యంతరాలు ఉంటే జాబితా లిస్టును చూసి ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు రాత పూర్వకంగా తెలియజేయాలని పేర్కొన్నారు.

రెంజల్: ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులను పూర్తి చేసిన అనంతరం ప్రతి గ్రామపంచాయతీ నోటీసు బోర్డుల వద్ద వాటిని అతికించినట్లు ఎంపీడీవో వెంకటేశ యాదవ్, పాలనాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈనెల 20 లోపు తమ పేర్లు మార్పులు, చేర్పులు చేయాల్సి వస్తే స్థానిక గ్రామ కార్యదర్శి ఫిర్యాదు చేయాలని వారు పేర్కొన్నారు. 20 తర్వాత తుది జాబితా ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.



డిచ్‌పల్లి : ఓటరు లిస్టును ప్రదర్శిస్తున్న కార్యదర్శి బి. నాగేష్

డిచ్‌పల్లి: ఆయా గ్రామపంచాయతీల్లో ఓటర్ జాబితాలు ఏర్పాటుచేశామని గ్రామపంచాయతీ కార్యదర్శి బి. నాగేష్ తెలిపారు. గ్రామస్తులు ఓటర్ జాబితాలో తప్పులు సరి చేసుకోవడానికి అభ్యంతరాలను స్వీకరించడానికి ఈనెల 20వరకు అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత పూర్తిస్థాయి ఓటర్ జాబితాను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. తర్వాత ఎలాంటి అభ్యంతరాలు ఉన్న స్వీకరించడం జరగదని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో కారోబార్ నర్సయ్య తదితరులు ఉన్నారు.

బాల్కొండ: మండల పరిధిలోని గ్రామాలలో గ్రామ పంచాయతీల వద్ద ఓటరు జాబితాను ప్రదర్శించారు. స్థానిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో గ్రామస్తులు తమ ఓటు ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్థానిక అధికారులను, బిఎల్ఓను సంప్రదించాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఓటర్ జాబితాలో అభ్యంతరాలను ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ గంగా మోహన్, పంచాయతీ కార్యదర్శులు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్: మండలంలోని 27 గ్రామ పంచాయతీల వార్డు వారీ ముసాయిదా ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటిసు బోర్డులపై ఏర్పాటుచేశారు. ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే పంచాయతీలో కానీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గానీ రాతపూర్వకంగా అభ్యం తరాలు అందజే యాలన్నారు. కార్యక్రమంలో భీంగల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జిల్లా సహాయ ఎన్నికల అధికారి గంగుల సంతోష్ కుమార్ ఎంపీవో జావేద్, 27 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీఓ శివ చరణ్ తెలిపారు. వ్యక్తులకు సంబంధించిన సమాచారం ఏయే వార్డుల్లో ఉందొ సరిచూసుకోవాలని, ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 21 వరకు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని చెప్పారు.

మోపాల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాములు, ఎంపీఓ కిరణ్ 2024 ముసాయిదాకు సంబంధించిన ఓటర్ లిస్టును ప్రవేశ పెట్టారు. తొమ్మిదవ , 11వ రోజు గణేష్ నిమజ్జనాల గురించి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎంపీడీవో దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎస్సై యాదగిరి గౌడ్, సూపరింటెంట్ ప్రదీప్, భోజన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మోపాల్: గ్రామపంచాయతీలో 2024 ముసాయిదా ఓటర్ లిస్టును గ్రామపంచాయతీ సెక్రటరీ, పంచాయతీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేశారు. ఓటర్ లిస్టులో తప్పులు ఉంటే రాతపూర్వకంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాసివ్వాలని తిరిగి సవరణ చేయబడుతుందని ఆయన తెలిపారు

కార్మిక హక్కులకోసం ఐక్యంగా పోరాడుదాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

కార్మిక హక్కులకోసం ఐక్యంగా పోరాడుదామని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పోచమ్మగల్లీ లోని ముదిరాజ్ కళ్యాణమండపంలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భూమన్న అధ్యక్షతన ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానాలను విస్మరించి నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులకు మరణ శాసనం విధించారని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ఇచ్చిన మోడీ సర్కార్ అమలు చేయడంలేదన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హమాలీ, ఆటో మోటార్‌రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. మూడు క్రిమినల్ చట్టాల పేరుతో హక్కులను హరించడమే కాకుండా, ఉద్య మించకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన తెలిపారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో సుమారు 45 కోట్ల మంది కార్మికులు ఉన్న నేటికీ 40 కోట్ల మంది కార్మిక చట్టాలు అమలు కాక తీవ్ర ఇబ్బందులతో జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇప్పటికైనా వెంటనే క్రమబద్ధీకరించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 75 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షలు ఎక్స్‌గ్రేషియో, సహజ మరణానికి 10 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. భూమేశ్వర్, దాసు, సహాయ కార్యదర్శి సూర్య శివాజీ, రాష్ట్ర నాయకులు శివకుమార్, వెంకట్ నారాయణ, ఆకుల రాములు, నిజామాబాద్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు అబ్దుల్, భారతి, పాశెటి, పద్మ, మెహన్, సోపరి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు చాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి విజయలక్ష్మి గార్డెన్ యందు 1987-88లో శిక్షణ పొంది 36 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ పి.పుష్పాకర్ రావు, కో కన్వీనర్లు జంగం అశోక్, ఇందిరలు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఆసిఫాబాద్ డీఈవో పి. అశోక్, డి ఈ ఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ నాగజ్యోతి, కిరణ్ మోహన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు హాజరవుతున్నట్టు చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం మావందిఖుర్దు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఇటీవల బదిలపై వెళ్లడంతో శుక్రవారం గ్రామస్తులు వారిని శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, గోవర్ధన్, లక్ష్మీ , సంజీవ్, బదిలీపై వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం శాంత తదితరులను సన్మానించారు. బదిలీపై గ్రామానికి వచ్చిన ఉపాధ్యాయులు వెంకటరమణ, ఏఎన్ఎం సుశీల, పంచాయతీ కార్యదర్శి రాజేష్‌ను ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాములు, సాయిలు, రాజు, మనోహర్, శివ,రాజలింగం, శివకుమార్, పీరయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్‌డే వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జున మల్లాడి, వైస్ ప్రెసిడెంట్ అండ్ గ్రూప్ డెలివరీ హెడ్ -టెక్ మహీంద్రా, శ్రీ చంద్ర దశక, ఎక్స్ -చైర్మన్, సిఎస్ఐ -హైదరాబాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదటగా కళాశాల ప్రిన్సిపాల్, డా : ఆర్. కే. పాండే మాట్లాడుతూ.. అందరికి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్పతనం, ఇంజనీర్స్ యొక్క ప్రముఖ్యతను చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్, అల్జపూర్ దేవేందర్ మాట్లాడుతూ ఇంజనీర్స్ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్ర దశక మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ప్రాముఖ్యత, ప్రస్తుత రోజుల్లో ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్, సరికొత్త టెక్నాలజీ గురించి మాట్లాడారు. చివరిగా నాగార్జున మల్లాడి మాట్లాడారు. టెక్నాలజీతో ఆడుకునే విధంగా ఎలా తయారవ్వాలో చక్కని ఉదాహరణలతో వివరించారు. డేటా సైన్స్, డేటా మేనేజ్మెంట్, ఐఓటి టూల్స్, ఏఐ గురించి వివరించి చెప్పారు. అటు తర్వాత విద్యార్థులు తయారు చేసిన మోడల్స్, పేపర్స్, అండ్ పోస్టర్స్ ప్రజెంట్ చేశారు. వాటికి జడ్జెస్ వారి వారి అభిప్రాయాలూ, మార్కులు ఇచ్చి వారిని అభినందించారు. తర్వాత మోడల్, పేపర్, అండ్ పోస్టర్‌లలో వివిధ విభాగాల్లో మొదటి, రెండవ బహుమతులు ఇచ్చి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్, ఎహెచ్‌ఓడిస్, ఫాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అడవి భూమిని చదును చేస్తున్న 3 ట్రాక్టర్ల సీజ్

- అక్రమంగా దున్నితే కేసులు నమోదు చేస్తాం
- రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న రేంజ్ అధికారి రవి మోహన్ భట్

ఇందల్ వాయి రేంజ్ పరిధిలోని ధర్పల్లి సెక్షన్ చల్లగర్గ అటవీ ప్రాంతంలో అక్రమంగా భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ శుక్రవారం తెలిపారు. ఇందల్ వాయి రేంజ్ పరిధిలోని దర్పల్లి సెక్షన్ లోని దుబ్బాక బీట్ అటవీ ప్రాంతంలోని కంపార్ట్ మెంట్ నెంబర్ 380 లో కొందరు అటవీ భూముల్లో ట్రాక్టర్ తో చదును చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అద్వర్యంలో డిప్యూటీ రేంజ్ అధికారి తుకారం రాథోడ్, బీట్ అధికారులు, సిబ్బందితో కలిసి శుక్రవారం వేకువ జామున ఆటవీ ప్రాంతంలో చదును చేస్తున్న ఒక ట్రాక్టర్ ను పట్టుకొని ఇందల్ వాయి రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు రేంజ్ అధికారి వివరించారు. భూమి నుంచి కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఆయన వివరించారు. పట్టబడిన పట్టుబడిన ట్రాక్టర్ల ఉన్నతాధికార ఆదేశం మేరకు సీజ్ చేయడం జరిగిందని వివరించారు. ఈ దాడిలో బీట్ అధికారులు, ధర్పల్లి బీట్ అధికారులు ఎం.ఎ ఖాదిర్, రంజీత్, సందీప్, బేస్ క్యాంప్ సిబ్బంది ఎల్. ప్రవీన్, పి. వంశీ , హరీష్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

నవతెలంగాణ-కోటగిరి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మండల కేంద్రం లోని పాత బస్టాండ్ నిర్మాణానికి 15 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదులకు 12 లక్షలు, మిర్జాపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల అదనపు గదులకు 12 లక్షలు, కోటగల్లి ప్రాథమిక పాఠశాల అదనపు గదులకు 20 లక్షలు మంజూరయ్యాయని నాయకులు కొట్టం మనోహర్, కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజపాలనలో భాగంగా తెలంగాణ అగ్రో చైర్మెన్ కాసుల బాలరాజు, ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస రెడ్డి సహకారంతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోలేక పోయాయని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆనంద్, నాయకులు అయూబ్, మీర్జాపూర్ చిన్న సాయన్న పాల్గొని హర్షం వ్యక్తం చేశారు

వినాయక మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని జాడి జమాల్పూర్, సాలూర గ్రామంలో శుక్రవారం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాలను నిర్వాహకులు రంగురంగుల కాగితాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పలుచోట్ల నిర్వాహకులు లక్కీడ్రా పేరుతో విజేతలకు బహుమతులు అందిస్తున్నారు. భక్తి గీతాల భజనలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నవీపేట్ తహసిల్దార్‌గా వెంకటరమణ

నవతెలంగాణ- నవీపేట్



తహసిల్దార్ ను సన్మానిస్తున పలువురు

నవీపేట్ మండల తహసీల్దారుగా వెంకట రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డొంకేశ్వర్ మండలంలో తహసిల్దారుగా పనిచేసిన వెంకటరమణ బదిలీపై వచ్చి నవీపేట్ ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది ఆయనకు శాలువతో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఆటంకం లేకుండా వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిని అప్‌గ్రేడ్ చేయడాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ కాలేజీగా అప్గ్రేడ్ చేయాలని 2022 సంవత్సరం నుండి నేటి వరకు ఆందోళన కార్యక్రమాలు చేశామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి ఇంజనీరింగ్ కాలేజి అనేది ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థుల ఆకాంక్ష అని తెలిపామన్నారు. ఫలితంగా ప్రభుత్వం నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పడడం ద్వారా నిజామబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేద విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ టెక్నికల్ ఎడ్యుకేషన్ అందుతుందన్నారు. ఇది పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల విజయం అని తెలిపారు. ఇంజనీరింగ్ కాలేజీ అప్గ్రేడ్ చేయడానికి కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు. వెంటనే ఇంజనీరింగ్ కాలేజ్ అప్గ్రేడ్ సంబంధించిన నిధులను విడుదలచేసి, ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల నాయకులు శ్రీకాంత్, మహేష్, తరుణ్, కోష్లా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులకు

రూ. 4016 పెన్షన్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

బీడీ కార్మికులకు 28 ఫిబ్రవరి 2014 కటాఫ్ డేట్ ని తొలగిస్తూ...రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా 4016 రూపాయల పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో బీడీ కార్మికులకు 4016 పెన్షన్ ఇస్తానని హామీనిచ్చారని, దానిని నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయురాలు సత్తెక్క, జిల్లా నాయకులు సారా సురేష్, కిషన్, బి.అశోక్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

విషజ్వరంతో యువతి మృతి

నవతెలంగాణ-రెంజల్



మండలం నీల గ్రామానికి చెందిన శిరీష (25) విష జ్వరంతో మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వారం రోజులుగా జ్వరం రావడంతో ఆసుపత్రికి వెళ్లిన తగ్గకపోవడంతో గురువారం రాత్రి 9 గంటలకు కావేరి ఆసుపత్రిలో మృతి చెందిందని గ్రామస్తులు పేర్కొన్నారు. వైరల్ ఫీవర్ తగ్గకపోవడంతో ప్లేట్‌లెట్స్ పూర్తిగా పడిపోవడం వల్లనే ఆమెకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు తెలుస్తోంది. జ్వరంలో ఫిట్స్ కూడా వచ్చినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత లేకపోవడం వల్లనే ఆమెకు వైరల్ ఫీవర్ వచ్చి ఉంటుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. శుక్రవారం గ్రామంలో వినాయక నిమజ్జనం ఉండటం వల్ల త్వరగా అంత్యక్రియలను నిర్వహించారు.

సీతారాం ఏచూరి మృతి విప్లవోద్యమాలకు తీరని లోటు

- సీతారాం ఏచూరికి నివాళులు అర్పించిన సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ: సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటుకు సీతారాం ఏచూరి కృషి మరువలేనిదని అన్నారు. విద్యార్థి దశ నుండి ఆయన అస్తమించే వరకు ప్రజాసేవకే అంకితమై పనిచేశారని తెలిపారు. సీతారాం ఏచూరి మరణం సిపిఎంకే కాక వామపక్ష పార్టీలకు తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.సుధాకర్, వై ఓమయ్య, పి రంజిత్, అంజలి, అలీ ఇమ్రాన్, ఆనంద్ పాల్గొన్నారు.

కంఠేశ్వర్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వాగ్దేవి డిగ్రీ కాలేజీలో మాజీ ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు సీతారామ్ ఏచూరికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సలర్ ఇందిరాగాంధీని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఏచూరి మరణం విద్యార్థి లోకానికి ఈ దేశానికి తీరని లోటుగా అభివర్ణించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళిఅని అన్నారు. ఆయన పోరాటపటిమను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దీపిక, జిల్లా కమిటీ సభ్యులు దినేష్, చక్రి, అభి, నాయకులు పాల్గొన్నారు.

వర్ని: కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి విప్లవ ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నెసాబ్ అన్నారు. మండలకేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా వద్ద సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నన్నెసాబ్ మాట్లాడుత సీతారాం ఏచూరి బడుగు, బలహీన, కార్మిక, శ్రామిక, పేద ప్రజల బతుకుల్లో వెలుగులు తేవాలని సమ సమాజ నిర్మాణం కోసం విప్లవ ఉద్యమాలు చేపట్టిన నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు సీతారాం ఏచూరి అడుగు జాడల్లో నడువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేకల మల్లేష్, గంగాధర్, సాయిబాబా, సాయిలు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ శాఖ పరిధిలో పూలమాలతో నివాళులు సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరనిలోట అన్నారు. చిన్న వయసులోనే విద్యార్థి నాయకుడిగా ఎన్నికై జాతీయ కార్యదర్శిగా పనిచేశారన్నారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బండారి ఎల్లయ్య, గంగాధర్ నివాళులర్పించారు.

బోధన్: సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణము పేద వర్గాలకు తీరని లోటని తెలుగుదేశంపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది సీహెచ్.వి హన్మంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, శ్రామిక విప్లవం కోసం నిరంతరం ఆలోచించే రాజకీయ మేధావి సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఆయన మరణంతో పేద వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. విద్యార్థి దశనుండి దేశ రాజకీయాల పట్ల అవగాహన పెంచుకొని ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం విద్యార్థిగా రాజకీయ సిద్ధతాలను పూర్తిగా పాటిస్తూ జీవితం చివరి శ్వాసవరకు అంకిత భావంతో పని చేసిన కామ్రేడ్ సీతారాంకు జోహార్లు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపటం ఆయనకు ఘనమైన నివాళి అని తెలిపారు. సీతారాం కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున సానుభూతిని ప్రకటించారు.



ఆర్మూర్: నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



వర్ని : ఏచూరీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఆర్మూర్ : సీతారాం ఏచూరి మరణం వాము పక్షాలకి తీరని లోటు అని సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంల అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఒక నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ ,పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, మాట్లాడుతూ.. 1975లో సిపిఎం పార్టీలో చేరి 1985 లో అఖిల భారత కమిటీ లో పొలిట్ బ్యూరో సభ్యుడు గా ఎంపిక అయ్యారని తెలిపారు.. అఖిల భారత కమిటీ కార్యదర్శి గా మూడు సార్లు చేశాడు పచ్చిమాబెంగల్ నుండి రాజ్యసబా సభ్యుడు గా పనిచేశారన్నారు. ఆయన శ్వాస కోశ వ్యాధితో ఢిల్లీలోని నిమ్స్ హాస్పిటల్ చేరి గురువారం తుది శ్వాస విడిచారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు విడగొట్టి సాయిలు, టీ. భూమన్న, కుల్దీప్ శర్మ, లాల్యానాయక్, పద్మ అమీర్ ఖాన్, రఫీక్, గంగాధర్, గణేష్, సాజిద్ ఖాన్, ఓంకార్ పాల్గొన్నారు.

కంఠేశ్వర్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పాంగ్ర పరిధిలో గల సుందరయ్య కాలనీలో శుక్రవారం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశ సాధన కోసం కట్టుబడి ఉంటావని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి హైమద్, శేఖర్ గౌడ్, సభ్యులు జలేఖ, శ్యామల, వసంత, గంగ, గంగాధర్, వరలక్ష్మి, నర్సవ్వ, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వామపక్ష నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ పీడిత, తాడిత అణగారిన వర్గాల గొంతుకై ఎలుగెత్తిన వామపక్ష యోధుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. కార్మికుల కోసం కర్షకుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన మహా నాయకుడి మరణం వామపక్షాలకు తీరని లోటని అన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా జాతీయ రాజకీయాలలో ఆయన క్రియాశీలంగా వ్యవహరించారని తెలిపారు. దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహా నాయకుడు ఏచూరి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్ల గంగాధర్, హనుమాండ్లు, తోట సాయిలు, నల్ల సాయిలు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ :నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ నాయకులు



కోటగిరి : నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

బదిలీలు, పదోన్నతులు సహజం



ఉపాధ్యాయులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు, యువకులు

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు సహజమేనని పలువురు అన్నారు. మండలంలోని ఏ ఆర్ పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు 8 మంది బదిలీ అయ్యారు. వారి స్థానంలో ఇతర మండలాలలోని పాఠశాలల నుండి పదోన్నతిపై ఏఆర్ క్యాంప్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. ప్రధానోపాధ్యాయులు, గ్రామ యువజన సంఘాల యువకులు శుక్రవారం బదిలీపై వచ్చిన పదోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయులను, ఘనంగా సన్మానించారు. లలిత జ్యోతి,,రాద, అర్జన్ సింగ్ రామ్మోహన్, దేవదాస్, మరో ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.యువజన సంఘం ఆధ్వర్యంలో బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి బొకే అందించారు. పాఠశాల బాల బాలికలకు టిఫిన్ బాక్స్ లను అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు వ్యాయామ ఉపాధ్యాయురాలు సౌజన్య కృషి ఎనలేనిదని ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లింగమ్మ,గ్రామ యువకులు పాల్గొన్నారు. అంతకు బాలికలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గతకొన్ని నెలలుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు ఎమ్మార్వో శ్రీలత, తహసీ ల్దార్ కార్యాలయ అధికారులు శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఏర్గట్ల మండలానికి నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా బోధన్ నుండి విష్ణువర్ధన్ వచ్చినట్లు ఎమ్మార్వో శ్రీలత తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సదానందం, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాపూర్‌లో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో గణేష్ నిమజ్జనోత్సవం పురస్కరించుకొని స్థానిక చెరువు వద్ద బ్లేడ్ ట్రాక్టర్‌తో గ్రామ కార్యదర్శి నవీన్ చదును చేయించారు. ప్రశాంత వాతావరణంలో గ్రామస్తులు గణేష్ నిమజ్జన శోభాయాత్రని జరుపుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలోని ప్రధాన రోడ్ల పై ఏర్పడ్డ గుంతలను డస్ట్ తో పూడ్చినట్టు తెలిపారు. ఎలాంటి అపశృతులు జరగకుండా గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున పోతంగల్ మంజీరా నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను ఎస్ఐ సందీప్ పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ తరలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు తెలిపారు.

పోలీసుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



కంటిపరీక్ష చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంపును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపులో మానాల గ్రామ పరిధిలోని తండా పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన పోలీసులకు, ముఖ్య అతిథిలకు మానాల గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అతిథులను ఘనంగా శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీల గ్రామంలో పరిసరాలను పరిశీలించిన వైద్య బృందం



డ్రయినేజీని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామంలో సీజనల్ వ్యాధుల వల్లే శిరీష మృతి చెందిందని గ్రామస్తులు ఆరోపించడంతో మండలం వైద్య అధికారుల బృందం శుక్రవారం గ్రామంలో పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత లోపించడం, చెత్తాచెదారం పేరుకుపోవడం వారు గమనించారు. మృతురాలికి మాత్రం డెంగ్యూ సోకలేదని, ప్లేట్స్ లెట్స్ పడిపోవడం వల్లనే ఆమె మృతి చెంది ఉండవచ్చని డాక్టర్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన జిల్లా వైద్య అధికారులకు నివేదికను అందజేయనున్నట్టు తెలిపారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిని సాధించాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న ఆలూరు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎం నరేందర్ ను శుక్రవారం ఆలూరు గంగారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విజయభారతి తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడుగురు విద్యార్థులు10/10 సాధించడం, 13 మంది ఐఐటీలో సీటు సాధించడం హెడ్మాస్టర్ దేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముక్కెర విజయ్, శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి భరోసా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఏర్గట్ల/భీంగల్‌రూరల్

ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి ద్వారా పేదల వైద్యానికి ఎంతో భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. శుక్రవారం మండలంలోని కోన సముందర్ గ్రామంలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గుర్రపు రాజన్న, జెసంద్రం బిక్షపతి, ఫరీన్ బేగం, జిల్లా శ్రీజ లకు ప్రభుత్వ నుండి మంజూరైన రూ. లక్ష 56వేల 5వందల విలువైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైడి శ్రీనివాస్, నూకల బుచ్చి మల్లయ్య, సామ భూమారెడ్డి, పుప్పాల నర్సయ్య క్యాతం గంగారెడ్డి, భూమారెడ్డి, చెంగల అశోక్, పేరం సుధాకర్, సతీష్, హన్మండ్లు, ఉట్నూర్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : చెక్కును అందజేస్తున్న నాయకులు

ఏర్గట్ల: మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన తుమ్మల రాజుకు 60 వేలు,లింగాల శ్రీనివాస్ గౌడ్ కు 18 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు కాగా, చెక్కులను బాధితులకు అందజేశామని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, నాయకులు రామాగౌడ్, బెజ్జారం భాను, అశోక్, పాల్గొన్నారు.

భీంగల్ రూరల్: మండలంలోని జాగిర్యాల్, కుప్కల్, బాబాపూర్, బాబానగర్, భీంగల్, పురానిపేట్, ముచ్కూర గ్రామాల్లోని సీఎంఆర్ఎఫ చెక్కులు పంపిణీ చేశారు. మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునిల్ కూమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, ఇంచార్జి పల్లె శేఖర్, మాజీ సర్పంచ్ శ్రీను, మాజీ సర్పంచ్ రత్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణీలు సమతుల ఆహారం తీసుకోవాలి

- సిడిపిఓ స్వర్ణలత

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మెండోర

గర్భిణీలు సమతుల ఆహారం తీసుకోవాలని, దీంతో తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ స్వర్ణలత పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోని 78వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రాంలో భాగంగా తల్లులకు పిల్లల పోషణం, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకలు తమ చిన్నారులు ఇప్పించాలని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు చేయించుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ దేవపాల, ఏఎన్ఎం సావిత్రి మహాలక్ష్మి, అంగన్వాడి టీచర్ ఎడవెల్లి జ్యోతి సోమ్ నాథ్, జి సునీత, ఎం. జ్యోతి, కరుణ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీవో స్వర్ణలత

మెండోరా: పోషణ మాసం సందర్భంగా కొడిచెర్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం- 1 లో ఎసిడిపిఓ , సూపర్ వైజర్ మాధవి, సెక్రటరీ ల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీ లకు సీమంతాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. 6 నెలలు నిండిన పిల్లలకూ అన్నప్రాసన చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులకు సూచించారు. ప్రతి నెలలో గర్భవతి 4 ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పాలు గుడ్డుతో పాటు భోజనాన్ని సెంటర్ నందు గర్భవతులకు తినే విధంగా చూడాలని అంగన్వాడీ టీచర్ కు ఆదేశించారు. గర్భవతులకు ఆకుకూరలు కూరగాయలు తింటే రక్తహీనతను నివారించవచ్చు అన్నారు. టీటీ ఇంజక్షన్లు గర్భవతులు తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల , గర్భిణులు హాజరయ్యారు.

కేజీబీవీ పాఠశాలకు విద్యుత్ పునరుద్ధరణ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అధిక లోడ్ సమస్య వల్ల పదేపదే విద్యుత్‌కు అంతరాయం ఏర్పడటంతో పాఠశాలకు చెందిన స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి నాయకులు, విద్యుత్ అధికారులు,గ్రామ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ అధికారులు స్పందించి తాత్కాలికంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ట్రాన్స్‌ఫార్మర్‌తో పాఠశాలకు విద్యుత్ ను పునరుద్ధరించారు. రెండు నెలల్లో పాఠశాలకు శాశ్వతంగా ట్రాన్స్‌ఫార్మర్ కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, గ్రామకమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

నవతెలంగాణ - మెండోర

మండలంలోని నెహ్రూనగర్‌కు చెందిన కాంబ్లే బాబా సాహెబ్ గతనెల 17న తన మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో మొబైల్ ను పోలీసులు శుక్రవారం గుర్తించి బాధితుడికి ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నారాయణ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.

చెత్తాచెదారం తరలింపు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని రెంజల్ కెనాల్ సమీపంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఎదురుగా వేసిన చెత్తాచెదారంతో దుర్గంధంగా మారడంతో, రెంజల్ గ్రామ కార్యదర్శి రాజేందర్ రావు స్పందిస్తూ పారిశుధ్య కార్మికులతో చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఇకనుంచి ఆయా స్థలాలలో డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకుంటే తమ సిబ్బంది వాటిని రెండు రోజులకోసారి డంపింగ్ యార్డ్ కు తరలిస్తారని ఆయన తెలిపారు. చెత్తాచెదారంవల్ల కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని, ఇకనుంచి డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.